ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం | 25 | జూలై | 2025 | పేజీలు: 6




## పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ అభిలాష అభినవ్ 2





## అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

- 3 రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా
- పోలీసు యంత్రాంగం అప్రమత్తత
- 24/7 అందుబాటులో అత్యా ధునిక
- సదుపాయాలతో డిడి ఆర్ఎఫ్ బృందం
- యువత జలపాతాల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించి
- ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100
- లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

2

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

- పేదలు రేషన్ కార్డులు సద్విని యోగం చేసుకోవాలి
- ఉట్నూర్‌లో కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

6

## ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### కల్వర్టులను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,జూలై 24 (ప్రజాజ్యోతి):** జిల్లాలో బారి వర్షాల కురిపిస్తున్న నేపథ్యంలో ఇరిగే షన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లాలో గత కొన్ని రోజులుగా భారీ వ ర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం కలెక్టర్ రాజర్షి షా ఇరిగేషన్ అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్య టించి కల్వర్టులను పరిశీలించారు. ఉట్నూర్ మండలం నాగపూర్ శివ సాగర్ ప్రాజెక్ట్, పులిమడుగు బ్రిడ్జి, ముత్నూరులోని కల్వర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా అతి భారీ వర్షాలు కురిస్తే ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందు న ఇరిగేషన్ అధికారులు అప్ర మత్తంగా ఉండాలని, భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజ లకు ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని, ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరగ కుం డా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారి విఠల్, డిప్యూటి ఇంజనీర్ వినోద్, ఏఈలు, తదితరులు ఉన్నారు.



# పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 24 (ప్రజాజ్యోతి): జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు 24 గంటల పాటు అప్రమ త్తంగా ఉండి తక్షణ పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల వలన ఎక్కడైనా ప్రమాదం ఎదురైతే లేదా సాయం అవసరమైతే, నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను వెంటనే సంప్రదించాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం




బెల్లంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి): మంచిర్యాల్ జిల్లా, బెల్లంపల్లి మండలం, చంద్రవెల్లి గ్రామపంచాయ తీలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, శ్రీ అన్న పూర్ణ సమేత సోమేశ్వర స్వామి సేవ సమితి గ్రామం చంద్రవెల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, కరీంనగర్ లోని ప్రముఖ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అయినా రెనే హాస్పిటల్ యజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది, ఇట్టి కార్యక్రమం చంద్రవెల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది, ఇట్టి మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరంలో ఎమర్జెన్సెంట్, క్రిటికల్ కేర్ , కార్డియాలజీ అండ్ కార్డియో తోరాసిక్ సర్జరీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ ,జైంట్ రిప్లేస్మెంట్ సర్జరీ, న్యూరాలజీ అండ్ న్యూరో సర్జరీ గైనకాలజీ అండ్ మదర్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జరీ యూరాలజీ సేవలు అందుబాటులో కలవు,పైన తెలిపిన వైద్య సేవలతో పాటు బీపీ GRBS ,BMI , ECG , 2DECHO, లాంటి పలు పరీక్షలు క్యాంపులో నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది, కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి చంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల్లోని అన్ని గ్రామాల వారు మరియు బెల్లంపల్లి మండలంలోని అన్ని గ్రామాల వారు ఇట్టి వైద్య శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి మరియు శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి సేవ సమితి గ్రామం చంద్రవెల్లి సభ్యులు తెలియజేసినారు.

# ఏలుక ఆకాష్ జన్మదిన వేడుకలు



బెల్లంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ మాజీ యూత్ ప్రధాన కార్యదర్శి ఏలుక ఆకాష్ జన్మదిన వేడుకలు గురువారం రోజున బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం ప్రసాద్, కంకటి శ్రీనివాస్, ధావ రమేష్, మత్తమారి సత్తిబాబు, కుంభాల రాజేష్, రామిల్ల ప్రదీప్, శ్రీనివాస్ యాదవ్, తాండూరు మండల అధ్యక్షులు ఈసా, నాయకులు దేవేందర్,మార్త నవీన్, రామిల్ల శేఖర్, పాత వివేక్ పాల్గొన్నారు.

# అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- 3 రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తత
- 24/7 అందుబాటులో అ త్యా ధునిక సదుపాయాలతో డిడి ఆర్ఎఫ్ బృందం
- యువత జలపాతాల వద్ద ప్ర త్యేక శ్రద్ధ వహించి
- ఎటువంటి అత్యవసర సమ యంలో నైనా డయల్ 100 లే దా స్థానిక పోలీసులను సంప్ర దించాలి
- కల్వర్టులపై, బ్రిడ్జిల పైనుండి నీరు ప్రవహించే క్రమంలో దాట కుండా ఉండాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలి



ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24 (ప్రజాజ్యోతి): రాష్ట్ర వాతావరణ శాఖ మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూ చించిన దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్త కుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతతో వి ధులను నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి జిల్లా పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సమ యాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటు వంటి సమస్యలు ఉన్న అత్య వసర సమయంలో డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలని సూచించారు. నూత నంగా శిక్షణ తీసుకున్న డిడి ఆర్ ఎఫ్ బృందం జిల్లాలో 24 గంటలు అందుబాటులో ఉంటుందని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగ కుండా కాపాడతారని తెలిపారు. జిల్లా పోలీసు యం త్రాంగం అన్ని పోలీస్ స్టేషన్ల లో అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాలు పడి వరదలు సంభవించినప్పుడు కల్వర్ట్‌లను, బ్రిడ్జిలను, గమనిస్తూ ఉండాలని,బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహించే సమయాలలో ప్రజలు వాటిని దాటకుండా ఉండాలని సూచించారు. యువకులు అత్యుత్సాహంతో ఉ ధృతంగా ప్రవహిస్తున్న జలపాతాలు, వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదని అన్నా రు. జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్ల కుండా ఉండాలని సూచించారు. వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకుండా ఉండాలని సూచించారు. చెట్ల కింద, పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల పక్కన ఉండకుండా చూడాలని, ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పాత భవనాలలో ఉండకుండా చూడాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జల పాతాలు, చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర, ప్రధాన రహ దారులపై ప్రవహించే వాగులు, వంకలు దగ్గర నీటి ప్రవాహం స్థితిగతులపై ముందస్తు సమా చారం తెలుసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పోలీస్ అధికారులు పర్య వేక్షించాలని, తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజల రాకపోకలను గమనించాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని, జాగ్రత్తగా వాహనాలని నడపాలని సూచించారు. ఇలాంటి ప్రదేశాలలో ప్రత్యేకంగా పోలీసు సిబ్బంది సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.

# కళ్లకు గంతలు కట్టుకొని నిరసన




బెల్లంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి): భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం యుఎస్ఎఫ్ఐ కళ్ళులకు గంతలు కట్టుకొని ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం ఐబి చౌరస్తాలో చేయడం జరిగింది. నిన్న యుఎస్ఎఫ్ఐ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే 23 జిల్లాలో నాయకత్వాన్ని అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేయడాన్ని మంచిర్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి పెండింగ్ మరియు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను ఎంఈఓ,డిఇఓ,పోస్టులను భర్తీ చేయాలి, ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్లో మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తక్షణమే సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలి.మంచిర్యాల జిల్లాలో బీసీ హాస్టల్లో సీట్ల సంఖ్యను పొడిగించాలి.ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి,అలాగే ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని ముందస్తుగా అరెస్టు చేసిన నాయకత్వాన్ని విడుదల చేయాలి. ఈ ప్రభుత్వం పైన ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ కోరుతుంది.ఈ ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని మనిచరణ్,సంజయ్, దినేష్,కార్తీక్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



మందమర్రి , జూలై 24 ( ప్రజాజ్యోతి): మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జంగిల్ రవీందర్ అధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి మనోవికాస్ పాఠశా లలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపుతో ఉద్యమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 49వ జన్మదిన వేడుకలను పిల్లలతో కలిసి జరుపుకోవడం జరిగింది అని అన్నారు. ఉన్నత విద్యావంతుడిగా మంచి ఉద్యోగంతో విదేశాల్లో స్థిరపడే అవకాశాలు ఉన్న మాతృభూమి కోసం వెనుదిరిగి వచ్చి ప్రజలకు సేవ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పెద్దల అభినందనలు పొందారని అన్నారు. అధికారంలో ఉన్న బలమైన ప్రతిపక్షంలో ఉన్న బలహీనుల తరపున నిరంతరం స్పందిస్తూ పేదల పట్ల మానవత్వం చాటుకుంటున్న కేటీఆర్ జీవితం అందరికీ ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# తన సొంత ఎద్దులను తరలిస్తు న్న రైతుని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముఠాపై కేసు

- నలుగురు ముఠా సభ్యుల అరెస్టు
- ముఠాలోని ఏడు గురు సభ్యు ల పై తాంసి పోలీస్ స్టేషన్ లో కేసు, నలుగురి అరెస్టు, ముగ్గు రి పరారీ
- రౌడీ షీటర్ రోహిత్ షిండే అత ని గ్యాంగ్ రైతుని బెదిరించి, డ్రైవర్ని కొట్టి, డబ్బులు వసూ లు
- తిరిగి రైతు పైనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన దుం డగులు
- నిందితులకు భయపడి ఆలస్యంగా ఫిర్యాదు చేసిన రైతు
- ఆదిలాబాద్ రూరల్ సీఐ కెఫణిధర్




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24 (ప్రజాజ్యోతి):** తన సొంత ఎద్దులను తరలిస్తు న్న రైతును బెదిరించి డబ్బులు వసూలు చేసినా ముఠాపై కేసు నమోదు చేసినట్లు అదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపారు. రౌడీ షీటర్ రోహిత్ షిండే అతని గ్యాంగ్ సభ్యులు ఒక రైతుని బెదిరించి,డ్రైవర్ని కొట్టి డబ్బులు వసూలు చేసి తిరిగి ఆ రైతుపైనే తాంసి పోలీస్ స్టేషన్‌లో దుండగులు తప్పుడు ఫిర్యాదు చేశారని, నిందితులకు భయపడి ఆరైతు ఆలస్యంగా పోలీసులకు ఫిర్యాదు చేశారని చెప్పారు. రైతును బెదిరింపులు, మోసం, అక్రమ వసూళ్లు, దుర్మార్గంగా కొట్టడం లాంటివి చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన తెలిపారు. రైతును కొట్టి డబ్బులు వసూలు చేసిన ఏడుగురిపై కేసు నమోదు చేయగా అందులో నుంచి నలుగురిని అరెస్టు చేసినట్లు మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ఆయన చెప్పారు. గ్యాంగ్ లీడ ర్ ఏ1) రోహిత్ షిండే పరారీ లో ఉన్నాడని, ఆదిలాబాద్‌కు చెందిన ఎ2) బత్తినీ విశ్వతేజ్, ఎ3) దగిడే సాయి, లు కూడా పరారీలో ఉన్నారని, తలమ డుగు మండలం కోడద్ గ్రామా నికి చెందిన ఎ4) బట్టు మహే ష్, ఎ5) శివ, గుడి హ త్నూర్ మండలంలోని మున్నూరు గ్రామానికి చెందిన ఎ6) రమేష్ వైరాగి ఏ వైరాగి రమేశ్వర్, ఎ7) విజయ్ కేంద్రే ఏ కేంద్రే విజయ్‌లు తన ఎద్దులు విక్రయించుకోవడానికి వాహనంలో తీసుకెళ్తుండగా మార్గమధ్యలో పట్టుకొని ఆ రైతుపై బెదిరించి డబ్బులు వసూలు చేశాని వాహనపు డ్రైవర్ను సైతం కొట్టారని సిఐటి పేర్కొన్నారు.కేసు వివరాలు ఇలా ఉన్నాయి. గత 2024 సెప్టెంబరు 23న తలమడుగు మండలం కుచ్లాపూర్ గ్రా మానికి చెందిన ఓ రైతు ఆత్మారాం బాపూరావు షిండే S/O బాపూరావు, తన 3 ఎద్దులు, 3 కంకలు (క్లేవ్స్) ఆదిలాబాద్ మార్కెట్‌కి అమ్మకం నిమిత్తం తీసుకెళ్లడానికి మహారాష్ట్రకు చెందిన దీపక్ అనే వ్యక్తికి చెం దిన బొలెరో పిక్‌అప్ వాహనాన్ని రూ.2,500కు అద్దెకు తీసుకున్నాడు. దీపక్ తన డ్రైవర్ పి ట్కులే అంకుష్‌తో వాహనాన్ని పంపాడు. ఉదయం 8:30 గం టలకు ఎద్దులు, కంకలను వాహనంలో ఎక్కించి ఆదిలాబాద్‌కి బయలుదేరారు. అయితే అదే రోజు ఉదయం 9:30 గంటల ప్రాంతంలో తాంసి మం డలం పొన్నారి గ్రామ శివార్ వద్ద ఆదిలాబాద్‌కు చెందిన రోహిత్ షిండే, విశ్వ తేజ, దగ డ్ సాయి, మహేశ్, శివ, రమేశ్ వైరాగి, విజయ్ కేంద్రే అనే వ్యక్తులు వాహనాన్ని అడ్డగించి డ్రైవర్‌ను కొట్టారు. అనంతరం రైతును బెదిరించి రూ.10,000 డిమాండ్ చేశారు. రైతు తన దైన పశువులను తీసుకెళ్తున్నానని చెప్పినప్పటికీ.. “మా అనుమతి లేకుండా అమ్మకాలు చేయలేవు. మళ్లీ ఆదిలాబాద్ వస్తే నీ అంతు తెలుస్తాం” అంటూ బెదిరింపులకు దిగారు. భయంతో రైతు రూ.5,000 ఇవ్వ గా, మిగిలిన డబ్బులు ఇవ్వలే దని తాంసి పోలీస్ స్టేషన్‌లో అతని మీదే ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ సంఘటన జరిగినప్పటి నుంచి బెదిరింపుల భయంతో రైతు మౌనంగా ఉండగా, ఇటీవల పోలీ సులు ఇటువంటి సంఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం తెలుసుకుని జూలై 22న తాంసి పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేశాడు.రైతు ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చిన తాంసి పోలీసులు నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పశువుల అక్రమ రవాణాను అడ్డుకుంటున్నామనే కారణాన్ని ముసుగుగా తీసుకుని రైతులపై బెదిరింపులకు పాల్పడే రౌడీలపై కఠిన చర్యలు తీసుకుంటామని, రైతుల్ని గౌరవించని వాళ్లను చట్టం గౌరవించదని, బాధితులు భయపడకుండా తమ ఫిర్యాదులను సమీప పోలీస్ స్టేషన్లకు అందజేయాలని ఆదిలాబాద్ రూరల్ సీఐ కే ఫణిధర్ తెలిపారు.

# కాసుల కోసమేనా కాలయాపనా..?

- రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించినా స్పందించని పోలీస్ యంత్రాంగం
- తహసీల్దార్ పిర్యాదు చేసినా పోలీసుల మౌనంపై అనుమానాలు



**చెన్నూరు, జూలై 24 (ప్రజాజ్యోతి):** తహసీల్దార్ పిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్నా పోలీసు యంత్రాంగం స్పందించక పోవడం స్థానికంగా అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు పట్టణానికి చెందిన పలువురు అక్రమార్కులు ప్రయత్నిస్తూ అడ్డుకోబోయిన రెవెన్యూ అధికారుల పట్ల బెదిరింపులకు పాల్పడిన ఘటన స్థానికంగా చర్చనీయాంశం అయింది. గత కొద్ది రోజులుగా పట్టణ శివారులోని సర్వే నెం 863లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం అధికారులు ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు పనులను అడ్డుకోవడమే కాకుండా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తూ అట్టి స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ధ్వంసం చేయడంపై వారం రోజుల క్రితమే చెన్నూరు తహసీల్దార్ పోలీసులకు పిర్యాదు చేసినా పోలీసులు నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణానికి చెందిన ఓ మాజీ వైస్ ఎంపీపీ, ఓ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు ఆస్నాద్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న ప్రతిపక్ష నేతలు కొందరు వ్యక్తులను అడ్డం పెట్టుకొని సాండ్ బజారు ఏర్పాటు పనులను అడ్డుకుంటూ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు భారీ కుట్ర పన్నుతుండగా విషయాన్ని గ్రహించిన చెన్నూరు తహసీల్దార్ వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు పిర్యాదు చేయగా, వారు స్పందించని కారణంగా నేడు రెవెన్యూ అధికారులపై దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి యత్నించారని, చెన్నూరు పరిసర ప్రాంత ప్రజలకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గోదావరి ఇసుక అందించాలనే లక్ష్యం పోలీసుల నిర్లక్ష్యం కారణంగా నీరు గారుతుందని, మండల సెకండ్ మేజిస్ట్రేట్‌గా పేర్కొనే తహసీల్దార్ పిర్యాదు చేసినప్పటికీ చర్యలు చేపట్టని పోలీసులు సాధారణ ప్రజలకు న్యాయం చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన వారిపై పలు కేసులు నమోదై ఉన్నప్పటికీ చర్యలు చేపట్టక పోవడం హాస్యాస్పదం అని, ఇప్పటికైనా చెన్నూరు తహసీల్దార్ ఇచ్చిన పిర్యాదుపై స్థానిక పోలీసులు స్పందించి ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ధ్వంసం చేసి సాండ్ బజారు పనులను అడ్డుకొని అట్టి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించి, అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో కేటీఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, బెల్లంపల్లిలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్య.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్ , బెల్లంపల్లి మాజీ ఎంపీపీ సుభాష్ రావు, బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, యువజన అధ్యక్షుడు అరుణ్, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడుని పరామర్శించిన బొమ్మెన హరీష్ గౌడ్



**బెల్లంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** నెన్నెల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు కోయ్యడ తిరుపతి గౌడ్ ఇటీవలే ఈత చెట్టు నుండి జారీ పడి గాయాలతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలిసీ గురువారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి, ధైర్యంగా, ఉండాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని, ప్రభుత్వం తరుపున సహాయం అందేలా చూస్తామని హామీ ఇవ్వటం జరిగింది.

## ఆశ్రమ పాఠశాలలో ప్రమాణస్వీకారం



**ఆదిలాబాద్ టౌన్ జూలై 24 (ప్రజాజ్యోతి):** తలమడుగు మండలం ఝరి పూనగూడా బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్స్ కౌన్సిర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో స్కూల్ కెప్టెన్ స్కూల్ వైస్ కెప్టెన్, స్పోర్ట్స్ సెక్రటరీ మెస్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, లీటరేచర్ సెక్రటరీ, రెడ్ బ్లూ గ్రీన్, ఎల్లో వీరందరినీ ప్రధానోపాధ్యాయులు సరస్వతి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్, కిషన్, సాంబన్న, రాజారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24 (ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమి టీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేటిఆర్ జన్మదిన వేడుకలను గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సంద ర్భంగా గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచారని, అన్నివర్గాల ప్రజల కు సముచిత స్థానం కల్పించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంకు వచ్చే ముఖ్యమంత్రి ఆయనే అని, కేటిఆర్ నాయక త్వంలో రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం మళ్ళీ రావడం ఖాయమని కొయాడారు. బిఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో చేప ట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎప్పటికీ మరిచి పోలేనివని అన్నారు. బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అ న్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నా రు.

## ఇచ్చోడలో.......

మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు ఇచ్చోడ మండలం లో గురువారం ఘణంగా జరు పుకున్నారు.ముఖ్రా (కె) గ్రామం లో మాజీ సర్పంచ్ మీనాక్షి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గా డ్గే సుభాష్ ఆద్వర్యంలో నిరు పేద విద్యార్థులకు ల్యాప్ ట్యా ప్ లు పంపిణీ చేశారు.

## సిరికొండలో.....

సిరికొండ మండల కేంద్రంలో మాజీ ఐటి శాఖ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి లు పంచు కు న్నారు. పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో మంత్రిగా అనేక సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలను ప్రవేశ పె ట్టిన మంత్రిగా పేరు పొందారని అన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయ కులు పెంటన్న, రోహిదాస్, వి జయ్ కుమార్,చందు, లతీఫ్ మాట్లాడుతూ పది సంవత్స రాల కాలంలో కల్వకుంట్ల తా రక రామారావు మంత్రిగా, తె లంగాణలో పెట్టుబడులు తేవ డానికి ఎంతో కృషి చేశారని, యువతకు ఐటి రంగంలో ఉ ద్యోగాల కల్పనకు తపన పడ్డ నాయకుడు కేటీఆర్ అని అ న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సునీల్ కుమార్, బియ్యాల మల్లేష్, భీంరావ్,లక్ష్మణ్, రాజు, గణేష్, భీమ్రావు, లక్ష్మన్న, సంతోష్, రాములు, ప్రభాకర్ పటేల్, సంతోష్ పటేల్, గంగన్న, అజ్గ ర్, కృష్ణయ్య, ప్రకాష్ పటేల్, మల్లారెడ్డి, నరేష్ వివిధ గ్రామా ల పార్టీ నాయకులు కేటీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సొనాలలో.....

తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బాలింత లకు కేసీఆర్ కిట్ పంపిణీ చేశారు. సోనాల మండల కేం ద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రో జు సందర్భంగా పరిసర ప్రాం తాల మహిళలకు కెసిఆర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ వె ల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ తుల.శ్రీనివాస్ మాట్లా డుతూ రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని ఐటీ వి భాగంలో ఎంతో సేవలందించి నిరుద్యోగ యువతకు అవకా శాలు కల్పించిన మహానేత అన్నారు. బీఆర్ఎస్ అధికా రంలో ఉన్నప్పుడు ప్రతి బాలిం త మహిళలకు కేసీఆర్ కిట్లు అందించేవారని, కాంగ్రెస్ అధి కారంలో రావడంతో కెసిఆర్ కి ట్టును అందించకుండా పక్కన పెట్టడం సిగ్గు చేటని దుయ్య బట్టారు. ఇప్పటికైనాప్రభుత్వం స్పందించి పేద, మధ్య తరగతి మహిళలకు కేసీఆర్ కిట్టు ను పంపిణీ చేయాలని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. తుల శ్రీని వాస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా కె సి ఆర్ కిట్ల పంపిణీ నిరంతరం ఉంటుందని, మహిళలు ఎవరై నా డెలివరీ అయిన తర్వాత తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం అందిస్తే కెసిఆర్ కిట్టును అందజే స్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుల శ్రీనివా స్ వెల్ఫేర్ సొసైటీ వైస్ చైర్మన్ ఇర్ల అభిలాష్, యువ నాయ కులు సు-ధీర్ రెడ్డి, చిన్నయ్య , హరీష్ , సోషల్ మీడియా కన్వీ నర్ భీం రావు పాటిల్, సోనా ల, బోథ్ గ్రామ కమిటీ అధ్యక్షు డు సోమన్న, అల్లకొండ ప్రశాం త్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మండల సర్పంచులు సురేందర్ యాద వ్, దేవేందర్, బాబు సింగ్, మా జీ ఎంపిటిసి సభ్యురాలు లంక లలిత రాయల్, ఈశ్వర్, సంతోష్, పాల్గొన్నారు.



## నేరడిగొండలో.....

బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు నేరడిగొండ మండల నాయ కులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురు వారం నేరడిగొండ మండలం లోని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ నివాసంలో బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మే రకు తెలంగాణ రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఈ నెల 26 (శనివారం) ఇచ్చోడలో నిర్వహించే మహా జాబ్ మేళా కరపత్రాలను మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు విడుదల చేశారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివరెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, అనిల్ అన్న యువ సైన్యం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, విడిసి అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు డా,జహీర్, సురేందర్ రాథోడ్, గులాబ్, రమణ, కరణ్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం జరిగితే కఠిన చర్యలు

**దండేపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** రైతులకు నష్టం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ అన్నారు. గురువారం దండేపల్లి మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదే శాను సారంతో మండలంలోని ముత్యంపేట,గూడెం,చింతపల్లి, దండే పల్ల, మేదరిపేట, తాళ్లపేటలోని తహసిల్దార్ రోహిత్, ఎస్సై తైసినోద్దీన్ కలిసి ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. రైతులు తమ అవసరం మేరకే యూరి యా బస్తాలు తీసుకోవాలని అదేవిధంగా ఫర్టిలైజర్ యజమానులు అధిక ధరలకు యూరియా అమ్మకుండా అదేవిధంగా అక్రమంగా యూరియ నిలువలు చేయకుండా సక్రమంగా రైతులకు ఏరువులను సరఫరా చేయాలని సూచించారు. ఏదైనా చట్టపరంగా లేని అక్రమాలకు తావు తీసే విధంగా రైతులకు నష్టం జరిగే విధంగా ఎవరైనా పార్టీ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించిన ఎల్డీఎం




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 24 (ప్రజాజ్యోతి):** నిర్మల్ గ్రామీణ మండలంలోని సిద్ధులకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమాన్ని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) రామ్ గోపాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రాథమిక సమాచారాన్ని అందించారు. ముఖ్యంగా సేవింగ్స్ ఖాతా, పాస్‌బుక్ ఫీచర్లు, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్, ఎమ్ ఐ సీ ఆర్ కోడ్, బ్రాంచ్ కోడ్, సీఐఎఫ్ వంటి అంశాలను వివరించారు. పాస్‌బుక్‌లో కనిపించే ఖాతాదారుడి పేరు, ఖాతా సంఖ్య, ఈమె-యిల్ ఐడీ, బ్రాంచ్ కోడ్, ఐ ఎఫ్ ఎస్ సి నెంబర్, ఫిర్యాదుల కోసం సంప్రదించవలసిన నెంబర్లు, ప్రధాన కార్యాలయ చిరునామా మొదలైన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పాస్‌బుక్‌పై కనిపించే బార్‌కోడ్ గురించి, కరెన్సీ నోట్లపై ఉన్న భద్రతా లక్షణాలు, వాటి ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా సైబర్ భద్రతపై వీడియోలు ప్రదర్శించి, నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లావాదేవీల్లో పాటించవలసిన జాగ్రత్తల గురించి సూచనలు అందించారు. డబ్బును ఎలా వినియోగించాలి? అవసరాలు, కోరికల మధ్య తేడా ఏమిటి? అనే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆర్థిక విషయాలపై ఆసక్తిని కలిగించడంతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే జ్ఞానాన్ని అందించిందని ఎల్డీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అంది స్తున్న ఫర్టిలైజర్ యూరియాను

# అక్రమంగా తరలించిన నింది తుడు అరెస్ట్

- జైనథ్ సిఐడి సాయినాథ్
- ఇటీవల రెండు వాహనాలలో 150 బ్యాగుల ఫర్టిలైజర్ ను మహారాష్ట్రకు తరలించిన ముఠాలో కీలక నిందితుడు
- గత 8 న ఐదుగురిపై బేల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24 (ప్రజాజ్యోతి):** గత 8 న బేలా పోలీస్ స్టేషన్ లో విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పోలీసులు 150 సంచుల్లో ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న ఫర్టిలైజర్ యూరియా ను అక్రమంగా తరలిస్తున్న ము ఠాలోని కీలక సభ్యుడిని హైద రాబాద్ అగ్రికల్చర్ కో–ఆపరే టివ్ సొసైటీ ప్రొప్రైటర్ ఏ వన్ సునీల్ ను గురువారం అరెస్టు చేసినట్లు జైనథ్ సిఐ డి.సాయి నాథ్ తెలిపారు. ఈ కేసు లో రెండు వాహనాలను సీజ్ చేసి ఇద్దరు డ్రైవర్లను సంఘటన స్థలంలో అదుపులోకి తీసుకుని, మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని, అందులోని మొదటి సభ్యుడు ఎ–1 సునీల్ ను గురువారం అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 8న జరిగిన ఈ వాహన స్వాధీనం సం దర్భంలో దాదాపు 150 బ్యాగుల్లో 67.5 క్వింటల్లా ఫర్టిలైజర్ యూరియా ను మహారాష్ట్రకు తరలించకుండా జిల్లా పోలీసు లు అడ్డుకొనడం జరిగిందని, నిర్వాహకులకు పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ కేసులో మొదటి నలుగురిని అరెస్టు చేయడం జరిగిందని, ప్రస్తుతం ప్రధాన నిందితుడు ఒక్కరిని అరెస్టు చేయడం జరిగిందని, అన్నారు. అక్రమార్కులు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, రైతుల సంక్షేమం కొరకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపైన కూడా కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా పోలీసులు ప్రజల రక్షణకై అనుక్షణం ఎల్లవేళలా కృషి చేస్తూ ఉంటారని తెలిపా రు.

# పీఎం జన్‌మన్ పనులు వేగవంతం చేయాలి





**ఆది కర్మయోగి కార్యక్రమాన్ని క్రమబద్ధంగా అమలు చేయాలి**

**కేంద్ర గిరిజన వ్యవహారాల కార్యదర్శి విభూ నాయర్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 24 ( ప్రజాజ్యోతి)** పీఎం జన్‌మన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహాభియాన్) కార్యక్రమాన్ని వేగంగా పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ రాష్ట్ర కలెక్టర్లకు సూచించారు. గురువారం సాయంత్రం ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ఆధార్ నమోదు, జన్‌ధన్ ఖాతాలు, పక్కా ఇళ్లు, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి పథకాలను విజయవంతంగా అమలు చేయాలని, కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఆది కర్మయోగి కార్యక్రమాన్ని క్రమబద్ధంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యదర్శి జిల్లాల్లో చేపడుతున్న మౌలిక వసతుల నిర్మాణం, స్థల సేకరణపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పీఎం జన్‌మన్ కింద చేపట్టాల్సిన అన్ని పనులు గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అనుమతి లభించిన గ్రామాల్లో అర్హుల గుర్తింపు కోసం పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించాలని, సేకరించిన సమాచారం యాప్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీలు, వసతి గృహాలు, ప్రైమరీ పాఠశాలలు, రోడ్డు కనెక్టివిటీ, మల్టీపర్పస్ సెంటర్లు నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకల్యాణి, డిపిఒ శ్రీనివాస్, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఎల్డీఎం రామ్‌గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే అనిల్ యాదవ్

**బజార్హత్నూర్ జూలై 24 (ప్రజాజ్యోతి):** ఈనెల 26వ తేదీన ఇచ్చొడ మండల కేంద్రంలో గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు డుబ్బుల చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఈరోజు కేటీఆర్ గారి జన్మిదిన సందర్భంగా జాబ్ మేళా పాంప్లెట్లను ఆవిష్కరించారు. బజార్ హత్నూర్ లో గల కాలేజీలలో. ఆదర్శ స్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కాలెజ్‌లో య–ువతి యువకులకు జాబ్ మేళా పాంప్లెట్లను అందజేశారు. నిరుద్యోగ యువతి యువకులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన సంగమ్ సభ్యులు ప్రభాకర్, సుకుమర్,



శ్రీనివాస్, సురేష్, అజార్, రాము, మిన్ను, పింటూ, విజయ్, సాయి తారక్, దశరత్,మనివార్ధన్, గోపి, రగు, షఫీ, తదితరులు పాలొగొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యేలు గురువారం కేంద్ర మంత్రుల ను కలిశారు.కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు విభాగ మంత్రి హారదీప్ సింగ్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ల ను ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు ఢిల్లీ లో కలిశారు. ఇంటింటికి సహజ వాయువు గ్యాస్ పైపు లైన్ ఏర్పాటు, ద్విచక్ర వాహనాల లోనూ సహజ వాయు, విద్యు త్ ఛార్జింగ్ పాయింట్లు నెలకొల్పాలని కోరారు. అదేవిధంగా ఆర్మూర్, నిర్మల్ రైల్ మార్గానికి సర్వే పూర్తి చేయించి నిధులు విడుదల చేయాలన్నారు. పట్ట ణంలో నిర్మిస్తున్న వంతెనలకు పూర్తి నిధులు కేటాయించాలని విన్నవించారు. ఆయా సమస్యలపై మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎంపీ, ఎమ్మెల్యేలు తెలిపారు. వీరితోపాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నా యకులు ముస్తాపూరె అశోక్ ఉన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్



**బెల్లంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలంలోని గిరిజన బాలుర బాలికల వసతి గృహ పాఠశాలలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలను వసతిగృహ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి వార్డెన్లకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అలాగే విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ధ వహించి, కష్టపడి చదవాలని సూచించారు.

# గుడిహత్నూర్‌లో రోడ్డు ప్రమాదం

## ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**ఆదిలాబాద్ బ్యూరో,జూలై 24 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూ ర్ మండల కేంద్రంలో 44 జాతీ య రహదారిపై గురువారం మ ధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమా దంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం ఇచ్చోడ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తు న్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి వస్తున్న ఒక లారీ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమా దంలో బైక్ పై వెళ్తున్న ఇద్దరు వృద్ధుల్లో అక్కడి కక్కడు వృ ద్ధుడు మృతి చెందగా మరొక వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యా యి. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వా రా క్షతగాత్రుడిని ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించా రు. ఈ మేరకు గుడిహత్నూర్ పోలీ సులు కేసు నమోదు చేసి ద ర్యాప్తు జరుపుతున్నారు.



# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

- పేదలు రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి
- ఉట్నూర్ లో కొత్త రేషన్ కార్డు లు లబ్ధిదారులకు పంపిణీ
- రేషన్ కార్డుల పంపిణీ నిరంత ర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అం దజేస్తున్న రేషన్ కార్డులు సద్విని యోగం చేసుకోవాలని, అర్హు లైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపా లన ప్రగతి బాట కార్యక్రమం లో భాగంగా గురువారం ఉ ట్నూర్ ఎచ్ కె జి ఎన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆహా ర భద్రత, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, ఖానాపూర్ శాసన స భ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పా ల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిం చి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు వురు కళ్యాణ లక్ష్మి,షాది ముభారాక్ ఆర్థిక సహాయం చెక్కు లను కూడా లబ్ధిదారులకు అం దజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్



శ్యామలా దే వి, సబ్ కలెక్టర్ యువరాజ్, డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వో, సివిల్ సప్లై అధికా రి వాజిద్, సంబంధిత అధికా రులు,ప్రజా ప్రతినిధులు, తది తరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కా ర్డులు లేని అర్హులైన ప్రతి ఒక్క రికి రేషన్ కార్డులను అందజేస్తు న్నదని, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళల ను కోటీశ్వరులు చేయాలన్న ప్ర భుత్వ దృఢ సంకల్పాన్ని ముం దుకు తీసుకెళ్లడానికి ఎన్నో కా ర్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రే షన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించు కోవాలని, రేషన్ కార్డుల ప్రక్రి య నిరంతరం కొనసాగుతుం దని అన్నారు. ఎవరైనా చనిపో యిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివే యించాలని కోరారు.ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడు తూ 10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిం దని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజ ల సంక్షేమానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇం డ్లు వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కా ర్యక్రమాలను అమలు చేస్తున్న దని, వీటన్నిటిని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఉట్నూర్ లో కొత్తగా సు మారు మూడు వేల రేషన్ కార్డులలో 2081రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చ ని, ప్రభుత్వం వెంటనే వారి దర ఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మం జూరు చేస్తుందని తెలిపారు.

---

## పీఎం శ్రీ పథకంతో
## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి



**దండేపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** పీఎం శ్రీ పథకంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం కల్పిస్తున్నారని రఘునాథ్ వెరబెల్లి అన్నారు. గురువారం రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండేపల్లి మండలం తాళ్లపెట్, పాత మామిడిపల్లి, ద్వారక, దండేపల్లి, రెబ్బన పల్లి, కోర్విచెల్మ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రఘునాథ్ వెరబెల్లి స్కూల్ కిట్లను అందించరు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఉన్నత విద్యా తోనే ఉజ్జ్వల భవిషత్తు ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిలకు దీటుగా రాణించాలని విద్యార్థులతో అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పీఎం శ్రీ పథకం కింద దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలలను స్మార్ట్ స్కూల్ లాగా ప్రతి పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ మరియు లా విద్యా సంస్థలను వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పేద ప్రజలకు విద్యను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గోపతి రాజయ్య, పత్తిపాక సంతోష్, బత్తుల శేఖర్, బోడకుంటి వెంకటేష్, చీర్ల వెంకటేశ్వర్లు, సిపిరిశెట్టి శ్రీనివాస్, నలిమెల మహేష్, వనపర్తి రాకేష్, రమేష్, సత్తయ్య పాల్గొన్నారు.




## అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి





పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**బెల్లంపల్లి, జూలై 24(ప్రజాజ్యోతి):** శాంతి భద్రతల, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్దత, క్రమశిక్షణ తో పనిచేయాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., పోలీస్ అధికారులకు సూచించారు. నేరా సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం రోజున కమిషనరేట్ కార్యాలయములో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పక చేపించాలి. ఈ సాక్ష్యంలో వీడియో, ఫోటో గ్రాఫి అప్లోడ్ చేయాలి. అప్పుడు అవి నేరా దర్యాప్తు మరియు నిందితుల పై నేరా నిరూపణ లో బలమైన సాక్ష్యం అవుతుంది దానిని మార్చే అవకాశం ఎవ్వరికి ఉండదు అన్నారు. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధా రాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు. రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకోని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాలి. ప్రతి గ్రామం లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలి. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క గ్రామం, కాలని, ముఖ్య ప్రదేశాలు, సమస్యత్మకంగా ఉన్న గ్రామలు, వ్యక్తుల, ప్రజాప్రతి నిధులు, జనాభా, అన్ని వివరాలు అందరికి తెలిసి ఉండాలి. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సీనియర్ పోలీస్ అధికారులు, సిబ్బంది అనుభవాలాను తెలుసుకోవడం, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను మెరుగు పరుచుకోవడం, ఏదైనా సమస్య సమయంలో ఎలా ప్రవర్తించాలి, ఎలా కంట్రోల్ చేయాలి నూతన అధికారులకు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి, ట్రబుల్ మాంగర్స్, షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహారించాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.